పార్వతి పుత్రా ప్రణామం

అబిడ్స్, చార్మినార్, మెహిదీపట్నం జోన్ల పరిధిలోని అన్ని ప్రాంతాల్లో గణేష్ నవరాత్రి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. శుక్రవారం గణపయ్యకు మండపాల నిర్వాహకులు వైభవంగా పూజలు చేస్తున్నారు. పలు ప్రాంతాల్లో అన్నదాన, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రజా ప్రతినిధులు, నాయకులు విఘ్నేశ్వరుడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేస్తున్నారు. పలు ప్రాంతాల్లో గణేషుడి నిమజ్జనాలు నిర్వహించారు.

– అబిడ్స్, చార్మినార్, మెహిదీపట్నం జోన్ల బృందం


పూజల్లో గౌలిపురా కార్పొరేటర్ ఆలె భాగ్యలక్ష్మి


షంషీర్‌గంజ్‌లో..


మహేష్‌నగర్ కాలనీలో.. కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు


పూజలు చేస్తున్న ఏఐసీసీ కో ఆర్డినేటర్ నిర్మల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్


ఫిషరీష్ చైర్మన్ మెట్టు సాయికుమార్‌ను సత్కరిస్తున్న ఆనంద్‌కుమార్ గౌడ్ తదితరులు


దత్తాత్రేయ కాలనీ నుంచి హరిప్రసాద్, కృష్ణ ఆధ్వర్యంలో..


జాంబాగ్‌లో.. బీఆర్ఎస్ నాయకుడు ఆల పురుషోత్తమ్‌రావు, మహేష్ తదితరులు


మల్లేపల్లి గణేష్ ఉత్సవ సమితిలో..


ఇషాక్ కాలనీలో.. అడిషనల్ డీసీపీ అశోక్, ఏసీపీ రమేష్, ఇన్‌స్పెక్టర్ కామకృష్ణను సన్మానిస్తున్న నిర్వాహకులు


పూజల్లో ఎస్ఎం.ముజీబ్ హుస్సేన్


రంగిన్ క్లబ్ గణేస్ మండపంలో.. బజరంగ్ గోప్, విజయ్ యాదవు


కార్వాన్ హనుమాన్ స్ట్రీట్‌లో..


లంగర్‌హౌస్‌లో పర్పుల్ అన్వేష్ ఆధ్వర్యంలో..


పూజల్లో.. ప్రముఖ డిజైనర్ రేణిగుంట సురేష్ తదితరులు


వేడుకల్లో గాజుల అంజయ్య, అనంతోజ్ హన్స్‌రాజ్


ఉప్పుగూడలో.. అల్లం భానుమూర్తి, ఆకుల శ్రీరాములు


గుడిమల్కాపూర్ గాయత్రీనగర్‌లో.. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సతీమణి కావ్యరెడ్డి


కందికల్ గేట్ రెడ్డి బస్తీలో పూజల్లో పాల్గొన్న భక్తులు


అన్నదానంలో.. డీసీపీ కాంతిలాల్ సుభాష్ పాటిల్, ఏసీపీ వెంకన్న నాయక్


దమయంతి తివారి టవర్స్ వద్ద.. రాకేష్ తివారి, శశాంక్ తివారి తదితరులు


మొహల్లా గంజ్‌లో..


శంకర్‌నగర్‌లో..


సంతోష్‌నగర్‌లో..


సంజయ్‌నగర్ శ్రీగణేష్ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్‌లో.. శివయాదవ్, దర్పల్లి నర్సింహ తదితరులు


మహాకాల్ యూత్ అసోసియేషన్‌లో.. బీఆర్ఎస్ జియాగూడ అధ్యక్షుడు నరహరిచారి, అనిత తదితరులు


మాత మాణికేశ్వరి అసోసియేషన్ ఆధ్వర్యంలో భవానీనగర్ ఇన్‌స్పెక్టర్ బాలస్వామిని సన్మానిస్తున్న నిర్వాహకులు


హనుమాన్‌నగర్‌లో..


అన్నదానం చేస్తున్న కొక్కొండ కుటుంబ సభ్యులు


ఉస్మాన్‌షాహిలోని దుర్గా సేవా సంఘ్ ఆధ్వర్యంలో..

వినాయక మండపాలను సందర్శించిన మహేశ్వర్‌రెడ్డి



సాక్షి, సిటీబ్యూరో: గణపతి నవరాత్రుల సందర్భంగా శుక్రవారం దూద్‌బౌలి, మహరాజ్‌గంజ్, ఉందాబజార్‌లోని వివిధ వినాయక మండపాలను బీజేపీ ఫ్లోర్ లీడర్ ఎ.మహేశ్వర్‌రెడ్డి సందర్శించారు. ఆయన వెంట మాజీ కార్పొరేటర్ ఆలె జితేందర్ తదితరులు ఉన్నారు. మహావీర్ ఫ్రెండ్స్ అసోసియేషన్ వినాయక మండపాన్ని సందర్శించిన సందర్భంగా మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ వినాయక ఉత్సవాలను కలిసికట్టుగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నేతలు ఎం.సత్యనారాయణ, ఎస్.రాజిరెడ్డి, వెంకటాచలం, ఎ.నిరంజన్‌కుమార్, ప్రశాంత్‌కుమార్, సాయిచరణ్, శివరాం తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు సనాతన ధర్మంపై అవగాహన కల్పించాలి


వ్యాస రచన పోటీలను నిర్వహిస్తున్న నగరి లక్ష్మీనారాయణ

అఫ్జల్‌గంజ్: చిన్నారులకు సనాతన ధర్మంపై అవగాహన కల్పించాలని ఎస్ఎస్‌కే సమాజ్ కార్యనిర్వహక అధ్యక్షుడు నగరి లక్ష్మీనారాయణ అన్నారు. సమాజ్‌లో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో చిన్నారులకు వ్యాస రచన పోటీలను నిర్వహించారు. అనంతరం వారికి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పిల్లలు, పెద్దలు ప్రతి ఒక్కరూ ఆర్యసమాజ్ వ్యవస్థాపకులు దయానంద్ సరస్వతి మహారాజ్ రచించిన సత్యార్థ్ ప్రకాష్ పుస్తకాన్ని పఠిస్తే ఎన్నో విషయాలు తెలుస్తాయన్నారు.

'నర్సింగ్ వృత్తి పవిత్రమైనది'


బ్రోచర్ ఆవిష్కరిస్తున్న డాక్టర్ మహేష్, డాక్టర్ సిద్ధార్థ

గోల్కొండ: నర్సింగ్ వృత్తి ఎంతో పవిత్రమైనదే కాకుండా మానవత విలువలకు అద్దం పట్టే వృత్తి అని ప్రీమియర్ ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ మహేష్ మర్దా అన్నారు. శుక్రవారం గోల్కొండలో ఆయన ప్రీమియర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ప్రారంభం కానున్న ఎమర్జెన్సీ నర్సింగ్ కోర్సు బ్రోచర్‌ను డాక్టర్ సిద్ధార్థ్ మర్దాతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఎమర్జెన్సీ నర్సింగ్ కోర్సు పూర్తి చేసిన వారికి మంచి ప్యాకేజీతో అవకాశాలు ఉన్నాయన్నారు. మూడు దశాబ్దాలకు పైగా ప్రీమియర్ ఆసుపత్రి నగర ప్రజలకు మానవతా దృక్పథంతో వైద్య సేవలు అందిస్తుందన్నారు. కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ సిద్ధార్థ మర్దా, కోర్సు డైరెక్టర్ ఎస్.ఇవాంగలీన్, అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ ప్రవీణ్‌కుమార్ చెన్నా తదితరులున్నారు.

చురుగ్గా బీజేపీ సభ్యత్వ నమోదు



జియాగూడ: తెలంగాణలో బీజేపీ భవిష్యత్‌లో ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని తెలంగాణ రాష్ట్ర బీజేపీ సభ్యత్వ నమోదు ఇన్‌చార్జి గీతా మూర్తి అన్నారు. శుక్రవారం జియాగూడలో ఏర్పాటైన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్వాన్ బీజేపీ ఇన్‌చార్జి అమర్‌సింగ్, కన్వీనర్ శివకుమార్‌యాదవ్, సీనియర్ నాయకుడు దర్పల్లి నర్సింహ, డిజీవర్‌సింగ్, సునీల్ యాదవ్, కిషన్ దామ తదితరులు పాల్గొన్నారు.

'కేంద్రం తలపెట్టిన బిల్లుకు ముస్లింలు వ్యతిరేకం'



గోల్కొండ: వక్ఫ్ బోర్డు విషయంలో కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన మార్పులు, సవరణకు తమ పార్టీయే కాకుండా ముస్లింలంతా వ్యతిరేకిస్తున్నారని ఎమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్ అన్నారు. శుక్రవారం ఆయన కుతుబ్‌షాహీ జామా మసీదు వక్ఫ్ చట్టంలో కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన చట్టాలకు తాము వ్యతిరేకం అని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మజ్లిస్ ఆధ్వర్యంలో ప్రజల వ్యతిరేకతను తెలిపే క్యూఆర్ కోడ్‌ను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఈ క్యూఆర్ కోడ్‌ను నొక్కి కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం పక్కాగా దళితులు, ముస్లింల వ్యతిరేకి అని ఆయన అన్నారు. ఏదేమైనా వక్ఫ్ బోర్డు వ్యవహారాల్లో కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన సవరణలకు ఒప్పుకునేది లేదని ఆయన స్పష్టం చేశారు. నానల్‌నగర్ కార్పొరేటర్ మహ్మద్ నసీరుద్దీన్, మజ్లిస్ నాయకులు జుబేర్ బిన్ అవద్ తదితరులున్నారు.

బార్ అండ్ రెస్టారెంట్ యజమానుల సమస్యలు పరిష్కరించాలి

గన్‌ఫౌండ్రీ: బార్ అండ్ రెస్టారెంట్లు అనేక నష్టాల్లో కూరుకుపోయి ఉన్నాయని తెలంగాణ బార్ అండ్ రెస్టారెంట్స్ ఓనర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు దామోదర్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. బార్ అండ్ రెస్టారెంట్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం మంత్రి జూపల్లి కృష్ణారావును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా దామోదర్‌గౌడ్ మాట్లాడుతూ..వైన్‌షాప్ పర్మిట్ రూమ్‌లు 100 చదరపు మీటర్లు ఉండే విధంగా, వైన్ షాపుల వద్ద కుర్చీలు, బెంచీలు వేయకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. బార్ లైసెన్స్ రెన్యువల్ విధానం ఐదు సంవత్సరాలకు ఒకసారి ఉండేలా చూడాలని కోరారు. బార్ అండ్ రెస్టారెంట యజమానుల సమస్యలను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకుంటామని మంత్రి హామీని ఇచ్చినట్లు తెలిపారు.

నిమజ్జన శోభాయాత్రను ప్రశాంతంగా జరుపుకోవాలి


మాట్లాడుతున్న డీసీపీ స్నేహ మెహ్రా

చాంద్రాయణగుట్ట: గణేష్ నిమజ్జన శోభాయాత్రను ప్రశాంతంగా జరుపుకోవాలని దక్షిణ మండలం డీసీపీ స్నేహ మెహ్రా సూచించారు. ఛత్రినాక పోలీస్ స్టేషన్ పరిధిలోని రాజన్నబావి రెడ్డిజన సంఘం ఫంక్షన్‌హాల్‌లో శుక్రవారం గణేష్ ఉత్సవ సమితి సభ్యులు, మండప నిర్వాహకులతో సమన్వయ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డీసీపీ నిర్వాహకులతో క్షేత్రస్థాయిలో ఎదుర్కొనే సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. నిమజ్జనాన్ని ప్రతి ఒక్కరూ ప్రణాళికబద్ధంగా ప్రారంభించాలన్నారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పోలీస్ శాఖ అన్ని రకాల చర్యలు తీసుకుంటుందన్నారు. అదనపు డీసీపీ షేక్ జహంగీర్, ఛత్రినాక, ఫలక్‌నుమా, చార్మినార్, మీర్‌చౌక్ డివిజన్ల ఏసీపీలు సీహెచ్.చంద్రశేఖర్, ఎస్ఎల్ఎన్ రాజు, పి.చంద్రశేఖర్, ఎస్.వెంకటేశ్వర్ రావు, ఛత్రినాక ఇన్‌స్పెక్టర్ వి.శ్రీనివాస్ రెడ్డి, భాగ్యనగర గణేష్ ఉత్సవ సమితి సభ్యులు పాల్గొన్నారు.

ప్రజా ఉద్యమాలకు ఊపిరి పోసిన మహనీయుడు కాళోజీ

గన్‌ఫౌండ్రీ: ప్రజా ఉద్యమాలకు ఊపిరిపోసిన మహనీయుడు కాళోజీ నారాయణరావు అని తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి డాక్టర్ ఎస్.బాలచారి అన్నారు. శుక్రవారం రవీంద్రభారతిలో తెలుగు భాషా సమితి, కుసుమ ధర్మన్న కళాపీఠం, గోల్కొండ సాహితీ కళాసమితి, నక్క వెంకటమ్మ యాదవ్, నక్క యాదగిరి స్వామి, ఎడ్యుకేష్, స్పోర్ట్స్ ఫౌండేషన్ల సంయుక్త ఆధ్వర్యంలో ప్రజాకవి కాళోజీ జయంతిని ఘనంగా నిర్వహించారు. సాహితీ రంగంలో విశేష సేవలందించిన పలువురికి కాళోజీ పురస్కారాలను ప్రదానం చేశారు. జీహెచ్ఎంసీ అడిషనల్ కమిషనర్ ఎస్.యాదగిరిరావు, మనోహర్‌రెడ్డి, నాళేశ్వరం శంకరం పాల్గొన్నారు.

బెల్టు షాప్‌పై దాడి.. 40 కార్టన్ల బీర్లు స్వాధీనం

చాంద్రాయణగుట్ట: అక్రమంగా నిర్వహిస్తున్న బెల్టుషాప్‌పై దక్షిణ మండలం టాస్క్ ఫోర్స్ పోలీసులు శుక్రవారం దాడులు చేసి నిర్వాహకురాలిని అరెస్ట్ చేసి 40 కార్టన్ల బీర్లను స్వాధీనం చేసుకున్నారు. టాస్క్ ఫోర్స్ డీసీపీ వైవీఎస్ సుధీంద్ర తెలిపిన వివరాల ప్రకారం..లలితాబాగ్ ప్రాంతానికి చెందిన ఎస్.శోభారాణి అలియాస్ లలితమ్మ(50) ఏళ్ల తరబడిగా అక్రమంగా రాత్రింబవళ్లు తేడా లేకుండా బెల్టుషాప్‌ను నిర్వహిస్తుంది. వివిధ వైన్‌షాప్‌ల నుంచి మద్యం కొనుగోలు చేసి ఎక్కువ ధరకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటుంది. ఇలా ఈమెపై ఇప్పటి వరకు 28 ఎక్సైజ్ కేసులు నమోదై ఉన్నాయి. ఈనెల 17, 18 తేదీల్లో నిమజ్జనం సందర్భంగా వైన్స్‌లు బంద్ ఉండనున్న నేపథ్యంలో 40 కార్టన్ల కింగ్ ఫిషర్ బీర్లను కొనుగోలు చేసి మారుతీకారులో నుంచి ఇంట్లోకి దించుతున్నారు. విశ్వసనీయ సమాచారం అందుకున్న టాస్క్‌ఫోర్స్ అదనపు డీసీపీ అందె శ్రీనివాసారావు నేతృత్వంలో దక్షిణ మండలం టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ ఎస్.రాఘవేంద్ర, ఎస్సైలు కె.నర్సింహులు, జి.ఆంజనేయులు, ఎస్.నవీన్‌ల బృందం దాడులు చేసి నిర్వాహకురాలిని అరెస్ట్ చేసి కారు, మద్యాన్ని స్వాధీనం చేసుకుంది. తదుపరి విచారణ నిమిత్తం ఛత్రినాక పోలీసులకు అప్పగించారు.

కమ్యూనిస్టు మార్గదర్శి సీతారాం ఏచూరి


మాట్లాడుతున్న ఎండీ అబ్బాస్

సంతోష్‌నగర్: భారత కమ్యూనిస్టు పార్టీలకు, వామపక్ష ఉద్యమాలకు మార్గదర్శి సీతారాం ఏచూరి అని సీపీఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఎండీ అబ్బాస్ కొనియాడారు. గ్రేటర్ హైదరాబాద్ సౌత్ కమిటీ, మలక్‌పేట్, యాకుత్‌పురా జోన్ కమిటీ ఆధ్వర్యంలో సంతోష్‌నగర్‌లోని ఆలంఖుద్‌మీర్ భవన్‌లో శుక్రవారం ఆయన సంతాప సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సీపీఎం పార్టీకి 5వ ప్రధాన కార్యదర్శిగా దేశ రాజకీయాల్లో కీలక బాధ్యతలు నిర్వహించారని తెలిపారు. సీపీఎం గ్రేటర్ హైదరాబాద్ సౌత్ జిల్లా కమిటీ నాయకులు ఎం.బాలు నాయక్ అధ్యక్షతన వహించగా జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.విఠల్, పి.నాగేశ్వర్, ఎల్.కోటయ్య, ఎం.మీనా, జిల్లా కమిటీ నాయకులు, ఎం.శ్రావణ్ కుమార్, ఎస్.కిషన్, అబ్దుల్ సత్తార్, ఎం.లక్ష్మమ్మ పాల్గొన్నారు.

పండగలు ప్రశాంతంగా జరుపుకోవాలి


మాట్లాడుతున్న సౌత్ వెస్ట్ జోన్ డీసీపీ చంద్రమోహన్

గోల్కొండ: వినాయక నిమజ్జనం, మిలాద్–ఉన్–నబీ పండగ సందర్భంగా ఎటువంటి అవాంచనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని సౌత్ వెస్ట్ జోన్ డీసీపీ జి.చంద్రమోహన్ అన్నారు. శుక్రవారం గోల్కొండ పోలీస్‌స్టేషన్‌లో లంగర్‌హౌస్, గోల్కొండ పోలీస్‌స్టేషన్ల పరిధిలలోని మసీదు, వినాయక మండపాల నిర్వాహకులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వినాయక మండపాల వారు తమ వినాయకుడి నిమజ్జన ఊరేగింపు వివరాలను ఆ ప్రాంత పోలీసులకు ముందుగానే తెలపాలని సూచించారు. మిలాద్–ఉన్–నబీ ఊరేగింపును ముస్లిం సోదరులు మసీదుల నిర్వాహకులు వినాయక నిమజ్జన ఊరేగింపును దృష్టిలో ఉంచుకొని ఈనెల 19న ఊరేగింపు చేపట్టనున్నారని కోరారు. గోల్కొండ డివిజన్ ఏసీపీ సయ్యద్ ఫయాజ్, ఇన్‌స్పెక్టర్లు సైదులు, రఘు, పీస్ అండ్ మైత్రి కమిటీ చైర్మన్ ఎస్.రాజు వస్తాద్ తదితరులు పాల్గొన్నారు.